keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శనివారం 28, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఉమ్మడి జిల్లాలో పొంగులేటి పర్యటన

(ఖమ్మం/కొత్తగూడెం-కెరటం న్యూస్) :

మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేటలోని వినాయకపురం, సత్తుపల్లిలోని గంగారం, పెనుబల్లిలోని మండాలపాడు, కల్లూరులోని బత్తులపల్లి, చాందియాతండా, ఖమ్మం రూరల్ లోని దానవాయిగూడెం, టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, వంశీ కృష్ణ ఫంక్షన్ హాల్, చల్లపల్లి మిగతా 2లో..





## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- పాతర్లపాడులో రూ.35లక్షలతో నిర్మించిన పాఠశాల ప్రారంభం

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యనిచ్చి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య నందిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం చింతకాని మండలం పాతర్లపాడులో రూ.35లక్షలతో నిర్మించిన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఖమ్మం పార్లమెంటు సభ్యులునామా. నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు పెంచటంతో పాటు విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. గ్రామంలో దాతలు పాఠశాలకు స్థలం అందజేయటంతో పాటు మిగతా 2లో..



## టీచర్ల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి సబితా

(ఖమ్మం-కెరటం న్యూస్) :




రాష్ట్రంలో టీచర్ల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యా శాఖ డైరెక్టర్ శ్రీదేవసేన, రాష్ట్ర విద్యాశాఖ మౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి తో కలిసి టీచర్ల బదిలీ పదోన్నతుల ప్రక్రియ, మన ఊరు మనబడి మోడల్ పాఠశాలలు అంశాల పై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ వి..పి.గౌతమ్ పాల్గొన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి ఆదేశాలతో టీచర్ల బదిలీలు, పదోన్నతుల మిగతా 2లో..

## మావోయిస్టుల కుట్ర భగ్నం

- మందుపాతరను గుర్తించి నిర్వీర్యం చేసిన చర్ల పోలీసులు..
- మావోయిస్టుల వికృత చర్యతో ప్రాణ భయంతో బతుకుతున్న ఆదివాసీలు

(చర్ల-కెరటం న్యూస్) :

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని కొండవాయి గ్రామ సమీపంలోని అడవిలో, గురువారం చర్ల పోలీసులు, టీమ్ సిబ్బంది 141 సిబ్బంది కలిసి, పోలీసులే లక్ష్యంగా నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రెషర్ మైన్‌ను గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగింది. నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ వారు మిగతా 2లో..

## దళిత బంధుతో ఆర్థికాభివృద్ధి..

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- వందనంలో దళితబంధు యూనిట్ల పరిశీలన

(ఖమ్మం-కెరటం న్యూస్) :

దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చింతకాని మండలం వందనం గ్రామంలో దళితబంధు పథకం లబ్ధితో చేపట్టిన యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వందనం గ్రామంలో దళిత బందు లబ్దిదారులు నిర్వహిస్తున్న డెయిరీ, ట్రాక్టర్, ట్రాలీ ఆటో, మెడికల్, ఎలక్ట్రికల్, సెంట్రింగ్, మొబైల్ క్యాంటీన్ యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. నిర్వహణ, ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెయిరీ యూనిట్లను ఎప్పటికప్పుడు పశుసంవర్ధక శాఖ వైద్యులు పర్యవేక్షిం మిగతా 2లో..



## ప్రభుత్వ పాఠశాలల్లో

# మెరుగైన విద్య

(మొదటిపేజీ తరువాయి..)

ప్రహరీ గోడ నిర్మాణానికి పాఠశాల్లో మౌళిక వసతులకు విరాళాలు ఇవ్వటం పాతర్లపాడు గ్రామానికి ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. విద్యార్థుల సౌకర్యార్థం ఫర్నీచర్ ఏర్పాటుకు గ్రామానికి చెందిన కొత్తపల్లి రంగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబికులు రూ.30వేల చెక్కును మంత్రికి అందజేశారు.



అనంతరం మంత్రి దళితబంధు యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులు, కార్మికులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వింతకాని మండలంలో 3,462 దళిత కుటుబాలకు గాను నూరుశాతం గ్రౌండింగ్ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వంరావు మాట్లాడుతూ పిల్లలను మంచిగా చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని తల్లితండ్రులకు సూచించారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దళితబంధు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్లో సైతం దళితలందు పథకం గురించి ప్రస్థావించడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ వీపీ.గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీషు మాధ్యమంలో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8వ తరగతి వరకూ ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యా ర్థుల సంఖ్య పెరిగితే మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మౌళిక సదుపాయాలు సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుమనోహర్, మండల ప్రత్యేక అధికారి శిరీష, జిల్లా రవాణా శాఖ అధికారి టి. కిషన్ రావు, పంచాయిరాజ్ ఇ కె.వి.కె.శ్రీనివాస్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ఆర్.అండ్.బి. బి.ఇ. శ్యాప్రసాద్, ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, తహశీల్దారు మంగిలాల్, జడ్పీటిసి తిరుపతి కిషోర్, గ్రామ సర్పంచ్ పిచ్చయ్య, కార్యదర్శి మహేష్, తదితరులు ఉన్నారు.

## టీచర్ల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ

# పారదర్శకంగా చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రక్రియ చేపట్టామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, అవినితికి తావు లేకుండా ఆన్ లైన్ విధానంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని, ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు సీనియార్టి జాబితా, ఖాళీల జాబితా ఆన్ లైన్ లో ప్రదర్శించాలని, వాటిలో అభ్యంతరాలను ఉపాధ్యాయుల నుంచి స్వీకరించాలని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయులు కోసం తాత్కాలికంగా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమం సమర్ధవంతంగా అమలు చేయడంలో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించారని, మోడల్ పాఠశాలలను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా కలెక్టర్ లు తమ జిల్లా పరిధిలో సోలార్ ప్యానెల్ ఏర్పాటు పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరిగేలా కలెక్టర్ లు పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన మోడల్ పాఠశాలల ప్రారంభానికి సన్నద్ధం చేయాలని, 2 రోజుల్లో జిల్లాలకు ఫర్నీచర్ వస్తాయని, సదరు ఫర్నీచర్ ను ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్న పాఠశాలలకు తరలించాలని సూచించారు.

మన ఊరు మనబడి క్రింద అన్ని రకాల పనులు పూర్తి చేసిన తర్వాత మాత్రమే ప్రారంభోత్సవం నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 62 మోడల్ మన ఊరు మన బడి పాఠశాలల్లో 33 పాఠశాలల పనులు సంపూర్ణంగా పూర్తి చేసామని, కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి,జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ల

## మావోయిస్టుల

# కుట్ర భగ్నం

(మొదటిపేజీ తరువాయి..)

అడవులలో ప్రెషర్ మైన్‌లను అమర్చుతూ నిత్యం అడవులలో పశువులను మరియు మేకలను మేపుకునే ఆదివాసీ ప్రజల ప్రాణాలతో, వారి పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని చర్ల సిఐబి అశోక్ అన్నారు. నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ వారి చర్యలు తునికాకు సేకరణకు వెళ్లబోవు ఆదివాసీల ఆదాయానికి అడ్డుగా మారినాయని అలాగే వారి ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తున్నాయని గత సంవత్సరకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు పోలీసులను లక్ష్యంగా చేసుకొని ఆదివాసీ ప్రజలు తిరిగే రోడ్ల ప్రక్కన, ఆదివాసీల పోడు భూములకు, గ్రామాలకు సమీపాన మరియు ఆదివాసి ప్రజల పశువులు మేతకు వెళ్లే గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ప్రెషర్ బాంబులను అమర్చడం వలన అవి ప్రమాదవశాత్తు పేలి చర్ల కి చెందిన ఒక వ్యక్తి, రెండు ఆవులు తీవ్రంగా గాయపడినవి మరొక మూడు ఆవులు మరణించడం జరిగిందని తెలిపారు. వరుస సంఘటనల నేపథ్యంలో అడవిలోకి వెళ్లేందుకు, పోడు భూముల్లో వ్యవసాయం చేసేందుకు పశువులను అడవులలో మేపేందుకు ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీ సభ్యులు అమర్చే ప్రెషర్ బాంబుల వలన అనేకమంది ఆదివాసీలు మరియు వారి పశువులు మరణించడం, గాయపడడం జరుగుతున్నప్పటికీ, నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసీల సంక్షేమాన్ని విస్మరించి ఆదివాసీల ప్రాణాలతో మరియు వారి పశువుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరని అన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యుల వికృత చేష్టలు, అనాలోచిత మరియు పైశాచిక చర్యల పట్ల, ప్రాణ భయంతో, ఆదివాసీ ప్రజలు నిషేదిత మావోయిస్ట్ పార్టీ సభ్యులను ప్రశ్నిస్తే, ఆదివాసీలను మరియు వారి పశువులను అడవుల్లో తిరగకుండా ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల వారికి, జంతు పరిరక్షణ సంఘాల వారికి మరియు ఆదివాసి ప్రజానీకానికి మా విజ్ఞప్తి ఆదివాసీల అటవీ భూముల్లో, పోడు వ్యవసాయ భూముల్లో మరియు అటవీ మార్గాన అనాలోచితంగా, మూర?ంగా ప్రెషర్ బాంబులను మరియు మందు పాతరలను అమర్చి, ఆదివాసీ ప్రజల మరియు వారి పశువుల ప్రాణాలకు హాని తలపెడుతున్న అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుల అనాలోచిత చర్యలను ఖండించవలసిందిగా, వారిని గ్రామాల నుంచి మరియు అడవుల నుంచి తరిమి వేయ్యాలని సి ఐ బి అశోక్ అన్నారు.

## దళిత బంధుతో

# ఆర్థికాభివృద్ధి..

(మొదటిపేజీ తరువాయి..)

చాలని, లబ్ధిదారులకు పాటించవలసి న సలహాలు, సూచనలు తెలియచేయాలన్నారు. అనంతరం నర్సింహాపురం గ్రామంలో ట్రాన్స్పోర్ట్ యూనిట్లకు సంబందించిన హార్వెస్టర్లను కలెక్టర్ తనిఖీ చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ప్రభుత్వం దళితులు అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ పథకంతో ఆర్థికంగా స్థిరపడాలని లబ్ధిదారులు నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టరు స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, గ్రామా స్పెషల్ ఆఫీసర్ సిద్దార్థ విక్రంసింగ్, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణుమనోహర్, మండల ప్రత్యేక అధికారి శిరీష, జిల్లా రవాణా శాఖ అధికారి టి.కిషన్రెఉవ, పంచాయిరాజ్ ఇ.ఇ కె.వి.కె.శ్రీనివాస్ రావు, ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, తహశీల్దారు మంగిలాల్, గ్రామ సర్పంచ్ సునిత, కార్యదర్శి మహేష్, తదితరులు ఉన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మం వారిచే జారీచేయనైనది.

## ఉమ్మడి జిల్లాలో పొంగులేటి

# పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)





గార్డెన్స్, ముదిగొండలోని వనంవారి కృష్ణాపురం, వెంకటాపురం, ఖమ్మంలోని కృష్ణా ఫంక్షన్ హాల్, ఎస్ఆర్ గార్డెన్స్, సప్తపది ఫంక్షన్ హాల్లో జరిగిన వి వాహాది శుభ కార్యక్రమాలకు హాజరైయ్యారు. నూతన వధూవరులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా సమ ర్పించారు. అదేవిధంగా పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లో నూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, జారె ఆ ది నా ంా య ం ణ , రామసహాయం నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఏ సి డి చార్జీలను ఉపసంహరించుకోవాలి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వం ప్రజలపై అధనపు భారంగా ఉన్న విద్యుత్తు ఏ సి డి చార్జీలను పెంచుతుందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎ సి డి డిపాజిట్ల పేరుతో ప్రజల పైన పెద్ద ఎత్తున భారం వేస్తుందని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు .ప్రభుత్వం వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా ఈఆర్సీ సమావేశంలో బిజెపి మినహాయిస్తే అన్ని రాజకీయ పార్టీలు పాల్గొన్నాయని, ఎసిడి చార్జీలు వేయడం సరైంది కాదని వ్యతిరేకించడం జరిగిందన్నారు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని అధికారులు పునరాలోచన చేస్తారు అనుకున్నాం కానీ చూస్తే గురువారం కరీంనగర్లో ఈఆర్సీ చైర్మన్ రంగారావు మాట్లాడుతూ ప్రజలు అర్థం చేసుకోవాలని సంస్థ నష్టాల్లో ఉంది కనుక ఈ డిపాజిట్లు సేకరిస్తున్నామని అన్నారని , అదేవిధంగా నిజాయితీగా బిల్లులు ఎవరైతే కడుతున్నారో వారికి ఏ సి డి చార్జీలు వర్తిస్తున్నాయని అన్నారని , లక్షల రూపాయలు బకాయిలు ఉన్న బిల్లులు కట్టకుండా ఎగ్గొట్టిన వారిపై కాకుండా ప్రతినెల నిజాయితీగా బిల్లులు కడుతున్న కడుతున్న వారిపై భారం వేస్తున్నామని అనడం అన్యాయం అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికారులు ప్రజలపై అదనపు చార్జీలు పెంచుతున్న ప్రతి నెల 30 పైసలు పెంచుతామని చెబుతున్న ప్రభుత్వ అధికారులు బిల్లు కలెక్టర్లు నిర్లక్ష్యం ప్రభుత్వాల ఆదేశం తెలియదు కానీ 30 రోజులు కొట్టవలసిన బిల్లును 40 రోజులకు కొట్టడంతో ప్రజలపై రీడింగ్ పెరిగిపోయి స్లాబ్ రేటు మారిపోయి అదనపు భారాలు పెరుగుతున్నాయి అన్నారు. జిల్లాలోని 75 శాతం ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా శాసనసభ్యులకు విశాలవంతమైన భవనాలు నిర్మించారని, ఈ భవనాలు నిర్మించిన అప్పటినుండి నుంచి ఇప్పటివరకు విద్యుత్ బిల్లులు చెల్లించిన నట్లు కనిపించట్లేదని ఆరోపించారు. ఇలా ప్రభుత్వ కార్యాలయాలు శాసనసభ్యులు , అధికార పార్టీ కార్యాలయాలు బిల్లులు కట్టకుండా పోవడం వల్ల నష్టం వాటిల్లుతుందని దీనికి కారణాలు ఏమిటి? పెండింగ్

**నేడు సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయం ఎదుట ధర్నా**
**విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని, రెగ్యులర్గా బిల్లు కడుతున్న వారిపై చార్జిలం వేయటం సరైన కాదన్నారు. ఇదే కొనసాగితే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. గతంలో పెంచలేదని దానికి కారణం ట్రాన్స్కో గాని ,జెన్కో గాని క్యాబినెట్ కమిటీ నుంచి మంత్రిమండలి ఆమోదిస్తే రేట్లు పెరగాల అని నిర్ణయం తీసుకున్నారని, అలాకాకుండా ప్రభుత్వం విద్యుత్ శాఖ ప్రతినెల 30 పైసలు పెంచుకోవచ్చని అను మతులు ఇవ్వడం దాన్ని అధికారులు పాటించడం ఎన్నడూ లేదన్నారు. చార్జిలు ఎడాపెడ పెంచుతున్నారని, ఇలా పెంచినందుకే 2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటం జరిగిందని ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆనాడు విద్యుత్ ఉద్యమం పుట్టింది అన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ బోర్డులకు అధి, కారం ఇవ్వాడం వలన ఎడవెడపెడ పెంచుతున్నారని, దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యాపారులపై అధనంగా నెలకు రూ.5 నుంచి 10000 భారం పడుతుందని, ఈ భారం కూడా వ్యాపారులు ప్రజలపైనే మోపుతారని అన్నారు. ఒక నెలలో సామాన్యుడు బిల్లు కట్టకపోతే విద్యుత్ కట్ చేస్తున్నారని, అదేవిధంగా లక్షల్లో మొండి బకాయిలు ఉన్న వాటి విద్యుత్ను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలపై భారాలు వేయకుండా చూడాలని, గతంలో కూడా డెవలప్మెంట్ చార్జీల పేరుతో వసూలు చేశారని రూ.3000 నుంచి 10000 వరకు వసూలు చేశారని ,అవి కూడా చెల్లించామని వీటి ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భారాల్ని నిరసిస్తూ శనివారం ఖమ్మం విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్ ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై .విక్రమ్ , జిల్లా నాయకులు టి. లింగయ్య, ఎర్రా శ్రీనివాసరావు, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర పంటల బీమా పథకం, రుణమాఫీ అమలు చేయాలి

**బడ్జెట్లో నిధులు కేటాయించాలి,**
**కరెంటు కోతలు ఎత్తివేయాలి**
**జనవరి 31న ఖమ్మంలో రైతు మహాధర్నా ప్రదర్శన జయప్రదం చేయండి**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశ పెట్టాలని, రుణమాఫీ డబ్బులు రైతుల ఎకౌంటుకు జమ చేయాలని, నిధులు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని,గత వరస సీజన్లో వైరస్, తెగుళ్లు సోకి మిర్చి పంట దెబ్బ తిన్న రైతులకు, అధిక వర్షాలు వల్లన తెగుళ్లు సోకి పత్తి దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని, కరెంట్ సరఫరా లో కోతలు లేకుండా పగటిపూట విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 31న ఖమ్మం జిల్లా కేంద్రం లో రైతు ప్రదర్శన జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్లో కోతలు విధిస్తూ రైతులను అప్పుల ఊబిలోకి నడుపుతున్నాయి అన్నారు. రాజకీయ ప్రయోజనాల




కోసం కేంద్ర ప్రభుత్వం రైతుల కోసమని మాటలు మాట్లాడి చేతల్లో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పగించే చర్యలు వేగవంతం చేసింది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు ఇస్తున్నాం అనే పేరుతో ఇతర సబ్సిడీలు కుదించడం జరిగింది అని 2018 నవంబర్ అసెంబ్లీ ఎన్నికల హామీగా ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయలేదు. రైతులు బ్యాంకుల్లో అప్పుల వడ్డీలు పెరిగి అసలు కంటే వడ్డీ ఎక్కువైంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ రైతుల భూముల వేలంపాటలకు నోటీసులు ఇస్తుంది. ఖమ్మం జిల్లాలో గత రెండు వరుస సీజన్లలో మిర్చి వేలాది ఎకరాల్లో తామర వైరస్ వేరుకుల్లుడుతో నాశనమైంది. అధిక వర్షాలు తెగుళ్ల వల్ల పత్తి దిగుబడి దారుణంగా పడిపోయింది. బహిరంగ మార్కెట్లో పత్తి ధర రోజురోజుకీ తగ్గుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించలేదు. వాతావరణ మార్పుల మూలంగా భవిష్యత్తులో మరింతగా పంటలు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడ్డాయి. రైతు చేతుల్లో ఉన్న వ్యవసాయం కార్పొరేట్ల పరంకాకుండా రైతన్నలు ఉద్యమించాలని కోరారు.

# తక్కువ ధరతో ఐవిఎఫ్ అత్యాధునిక వైద్య సేవలు

**విలేకరుల సమావేశంలో వైద్యులు సుజాత రెడ్డి, బాల భాస్కర్ రెడ్డి**

**ఖమ్మం, కెరటం న్యూస్**

మెట్రో నగరాలకు ధీటుగా తక్కువ ధరతో ఐవిఎఫ్ అత్యాధునీక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శ్రీ గర్భ ఫెర్టిలిటి సెంటర్ను ఏర్పాటు చేసినట్లు వైద్యులు డా. సుజాత రెడ్డి, డా. బాల భాస్కర్ రెడ్డి తెలిపారు . ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్లో ఏర్పాటు చేసిన శ్రీగర్భ ఫెర్టిలిటి సెంటర్ ప్రారంభోత్సవ సందర్భంగా శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంబిబిఎస్, ఎంఎస్, ఎంసిహెచ్ విభాగాలలో వైద్యం విద్యను అభ్యసించిన వైద్యురాలు సుజాత రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మంజిల్లాలో సంతాన లేమి సమస్యలకు పరిష్కారం చూపేందుకు శ్రీ గర్భ ఆసుపత్రిని నెలకొల్పినట్లు తెలిపారు . ఐయుఐ , ఐవిఎఫ్ ,



ఐసిఎస్ఐ , ల్యాప్రోస్కోపిక్ విభాగాలలో తక్కువ ఖర్చుతో అత్యాధునీక వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు . వైద్య సేవలతో పాటు అత్యాధునీక ల్యాబ్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నట్లు తెలిపారు. సంతానం లేక ఇబ్బందులు పడుతున్న వారికి శ్రీగర్భ ఫెర్టిలిటి సెంటర్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా, నల్గొండ , వరంగల్ , మహబూబాబాద్ ప్రాంత ప్రజలు శ్రీగర్భ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి



**విలేకరుల సమావేశంలో జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చేరుకుపల్లి బాలు**

**ఖమ్మం,జనవరి 27, కెరటం న్యూస్**

వంశపారంపర్యంగా శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మాకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కాటికపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చేరుకుపల్లి బాలు డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలు మాట్లాడుతూ నగరంలోని వైకుంఠ దామలలో శవాలకు నిత్యం అంత్యక్రియలు నిర్వహించే మేము కోవిడ్ ఫస్ట్,సెకండ్ దశలో ఎన్నో అనాథ శవాలకు అప్పటి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మా ప్రాణాలను ఫణంగా పెట్టి అంత్యక్రియలు నిర్వహించాం. అద్దె ఇండ్లలో నివసించే మాకు సొంత ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.శవాలు కాల్చే మాకు ఇంటి యజమానులు ఇండ్లు అద్దెకు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు.వైకుంఠ దామలాలలో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మామ్ములను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మా సమస్యలను మేమే పరిష్కరిం చుకుంటాం. మా సమస్యల విషయంలో పార్టీల నాయకులు కల్పించు కోకూడదని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పంది.వేణు,పడిశాల వీరస్వామి, కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య, కె.సైదులు, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాల సబ్ స్టేషన్ లో ఘనంగా ఎలక్ట్రిషిన్ డే

**కెరట న్యూస్ 27 దుమ్ముగూడెం:**



ఎలక్ట్రి షి న్ డే ని పురస్కరించుకుని శుక్రవారం పర్ణశాల సబ్ స్టేషన్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్ణశాల సర్పంచ్ శ్రీమతి తెల్లం వరలక్ష్మి సంఘం జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రమాదాల పొంచి ఉన్న వృత్తిలో ఎలాక్ట్రి షియన్లు తమ ప్రాణాలు ప్రాణంగా పెట్టి పని చేస్తారని వారి సేవలను కొనియాడారు ఎలాక్ట్రి షియన్లలలో ఎవరికి ఎటువంటి అపదవచ్చినా అందరూ ఐక్యంగా ఉండి వారికి వారి కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు ఈ కార్యాలయంలో సంఘం మండల అధ్యక్షులు ఆర్ సూరిబాబు ఉపాధ్యక్షుడు బిళ్లపాటి రాజు ,వందవాసు రామ వరప్రసాదరావు ముక్కెర రాంబాబు నిట్టా అబ్రహం కోడి భద్రం పూనెం సురేష్ టి హరికృష్ణ సాంబశివరావు కిరణ్ మోహన్ ఆర్ నరసింహారావు సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలి

### బుర్ర ఉపేంద్ర సాహు, బి.ఎస్.పి. రాష్ట్ర కార్యదర్శి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని బి. ఎస్. పి. ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం ఇష్టారీతిన రోగుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఫీజులు చెల్లించలేని పక్షంలో దౌర్జన్యాలకు దిగుతున్నారని ఫీజులు కట్టలేని పక్షంలో అర్ధాంతరంగా వైద్యం ఆపేస్తున్నారని అన్నారు. సేవారంగమైన వైద్యాన్ని వ్యాపారంగా మలచుకొని రోగులను దోచుకుంటున్నారని అన్నారు. అలాగే జిల్లాలో ఎటువంటి అనుమతులు లేని హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయని అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్లు సైతం డ్యూటీ టైం లో కూడా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సొంత క్లినిక్ లలో పనిచేస్తున్నారని దీనివలన పేదలకు ప్రభుత్వ ఉచిత వైద్యం అందని కారణంగా అనేక మంది రోగులు మృత్యువాత పడుతున్నారని అన్నారు ఇటువంటి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించకపోతే ప్రైవేట్ ఆసుపత్రి యాజమా న్యాల ఆగడాలను అరికట్టకపోతే బహుజన సమాజ్ పార్టీ జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శిలు మిరియాల నాగరాజు, బి. ఉపేందర్ జిల్లా నాయకులు పల్లెపోగు విజయ్, జిల్లా మహిళా కన్వీనర్ ఉప్పల మంజుల, బచ్చలకూరి శ్రీకాంత్, ఊటుకూరి రమేష్, గంధం వంశీ, కుక్కల రాజు, చిన్నా, ప్రసన్న, చెరుకుపల్లి భద్రయ్య మల్సూర్ పాల్గొన్నారు.



# తాతా నిఖిల్ చౌదరికి నివాళులు

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేడు పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి నివాసంలో తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సిపిఎం కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, ముత్యాల వెంకట అప్పారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు గ్రాడ్యు చట్టాన్ని అమలు చేయాలి

### ఆరోగ్యలక్ష్మి మెనూ బిల్లులను పది రూపాయలకు పెంచాలి.. సిఐటియు డిమాండ్

### మార్చి 1,2,3 తేదీల్లో సమ్మె

చర్ల, కెరటం న్యూస్




అంగన్వాడీ టీచర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యు చట్టాన్ని అమలు చేయాలని టీచర్ కు ఆరు లక్షలు హెల్పర్ కు నాలుగు లక్షలు తగ్గకుండా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు అంగన్వాడీ టీచర్ల ధర్నాలు పాల్గొని మాట్లాడారు బివిఎస్ రామయ్య భవన్ నుండి చర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు వరకు సిఐటి యు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు ప్రదర్శన నిర్వహించి ప్రాజెక్ట్ ఆఫీసు ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో భాగ్యలక్ష్మి పథకం కింద అందిస్తున్న భోజనానికి తల్లులకు మెనూ ఛార్జి రోజుకు పది రూపాయలకు పెంచాలని పిల్లలకు ఐదు రూపాయలకు పెంచాలని సిఐటియు అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలకి కి అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం మార్కెట్లో గ్యాస్ సిలిండర్ 1150 రూపాయలు ఉందని అది అంగన్వాడి సెంటర్ కు చేరే సరికి రవాణా ఖర్చులతో కలిపి 1300 రూపాయలు అవుతుందని ప్రభుత్వం మాత్రం 950 రూపాయలు మాత్రమే ఇస్తుందని ఒక్కొక్క అంగన్వాడీ టీచర్ ప్రతిసారి 350 రూపాయలు అదనంగా ఖర్చు భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ బండ చేరటానికి అయ్యే ఖర్చుతో సహా మొత్తం డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలని లేదా గ్యాస్ బండను ప్రభుత్వం నేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న కందిపప్పు నాసిరకంగా ఉంటుందని ఎంత ఉడకబెట్టిన పప్పు ఉడకటం లేదని రుచిగా ఉండటం లేదని నాణ్యమైన కందిపప్పును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు గత నాలుగు నెలలుగా అంగన్వాడీ కేంద్రాలకు కందిపప్పు సరఫరా కావడం లేదని కందిపప్పు సరఫరా చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది ఐ సి డి ఎస్ ను ప్రభుత్వ శాఖగా గుర్తించాలని బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని సిఐటియు డిమాండ్ చేసింది ఐసిడిఎస్ ను ప్రైవేటికరించే విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు అంగన్వాడీలు గ్రాట్టీ చట్టానికి అర్హులని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడికి టీచర్లకు హెల్పర్లకు ఇవ్వాల్సిన మూడు నెలల పెండింగ్ ఏరియాస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కేంద్రాలకు కొత్త గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు వంట పాత్రలు అందజేయాలని డిమాండ్ చేశారు ఎటువంటి షరతులు లేకుండా మినీ అంగన్వాడీ కేంద్రాలన్నింటిని మెయిన్ కేంద్రాలుగా మార్పు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ను రద్దు చేయాలని పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు సిడిఎస్ పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం మార్చి ఒకటి రెండు మూడు తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ఈ లోగా ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వింత పత్రాన్ని సిడిపిఓ చైతన్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆయన రాధా కుమారి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల సీఐటీయూ మండలనాయకులు శ్యామల వెంకటేశ్వర్లు బాలాజీ ప్రాజెక్టు నాయకురాలు పి నాగమణి స్వరూప ,కమల మనోహరి సావిత్రి, చిలకమ్మ ,విజయలక్ష్మి కృష్ణవేణి భానుమతి పుష్ప,త్రివేణి నాగమణి,జయసుద తదితరులు పాల్గొన్నారు.



# తాతా నిఖిల్ చౌదరికి నివాళులు

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు నేడు పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి నివాసంలో కీర్తిశేషులు తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి, శాఖమూరి రమేష్, రామసహాయం వెంకట్ రెడ్డి, తుపాకుల యాలగొండ స్వామి గారు, పత్తి శ్రీనివాస్, మరియు ఇతర నాయకులు తదితరు పాల్గొన్నారు.

# దరఖాస్తులను నియమిత కాలంలోగా పరిష్కారానికి తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలి

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్



దరఖాస్తులను నియమిత కాలంలోగా పరిష్కారానికి తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బల్క్ ఇష్యూల్యాండ్ సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ ధరణికి సంబంధించి, బల్క్ ఇష్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మిస్సింగ్ ఖాతాలకు సంబంధించి దరఖాస్తులపై చర్యలు తీసుకొని, పెండింగ్ దరఖాస్తులన్ని వెంటనే పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్సో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, రెవన్యూ డివిజనల్ అధికారి రవీంధ్రనాద్, కలెక్టరేట్ సూపరింటెండెంటలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అజయ్ , మాజీ మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్



ఖమ్మం నగరంలో గురువారం జరిగిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ కుమారుడు వివాహమునకు హాజరు కాలేకపోవడం వలన శుక్రవారం నాడు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు స్వగృహం కు వెళ్లి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లు నూతన వధూవరులను ఆశీర్వదించారు . అనంతరం వారితో కొద్దిసేపు ముచ్చటించారు . అలాగే గురువారం జరిగిన వివాహ మహోత్సవమునకు ఎంపీ , మాజీ ఎంపీ , మాజీ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ , మాజీ ఎమ్మెల్సీ మరియు మేయర్ , జడ్పీ చైర్ పర్సన్ లు , ప్రజా ప్రతినిధులు , అధికార ప్రతినిధులు , వివిధ ప్రజా కుల సంఘాలు నాయకులు మరియు పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరని పేర్కొన్నారు.

# హత్ సే హత్ విజయవంతం చేయండి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలి**

**టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఫిబ్రవరి 6 నుంచి నిర్వహించనున్న హత్ సే హత్ జోడో ను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. టీపీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకు నేలకోండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం పాకులాడుతున్నాయని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్, 12,000 కూలి బందు,ధరణి పోర్టల్ పూర్తిగా రద్దు, అసైన్మెంట్ పోడు భూములకు పట్టాలు పూర్తి హక్కులు, స్థలం ఉన్న ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నిర్మాణానికి కొంత ఆర్థిక సాయం,ధరల నియంత్రణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేరుస్తాము, కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు 15 ఫైనన్స్ కమిషన్ ద్వారా ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసి గ్రామపంచాయతీల అభివృద్ధిని అడ్డుకుంటుందఅన్నారు. స్థానిక సంస్థలు అభివృద్ధి చెందాలని లక్ష్యంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రోజ్ గార్ యోజన పేరుతో ఒక పతకం తీసుకువచ్చిందని అందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తూ వస్తుందని అన్నారు.నేడు పాలకులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించిన అన్ని పథకాలను నీరుగారుస్తూ నిధులను పక్కదారి మల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలే అనుకుంటే సర్పంచుల ఆత్మహత్యలూ పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేయించిన పనికి డబ్బులు రాక అప్పుల ఊబిలో కూరుకపోయి సర్పంచులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని విమర్శించారు. వీటన్నిటిని ప్రశ్నించడానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ముందుకు వస్తే అక్రమ కేసుల పేరుతో వేధిస్తున్నారని మండిపడ్డారు.దేశ సమైక్యత సమగ్రత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలి..టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావుదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను, చరిత్రను మరిచిపోకూడదు.కింది స్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రజా సమస్యలపై పోరాడాలని హత్ సే హత్ జొడో తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వణుకు పుట్టాలని నాయకులకు సూచించారు.యావత్ తెలంగాణ సమాజం సమస్యలపై ఫిబ్రవరి 6 నుండి హత్ సే హాత్ జోడో పేరుతో నిరసనలు చేపట్టనున్నామని సర్పంచులందరూ బయటికి వచ్చి తమ ఘోడును ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా గర్జించాలని పిలుపునిచ్చారు.ప్రతి మండల నాయకులు తన మండలంలో ప్రతి గడపా తట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కుక్కల హనుమంతరావు నేలకొండపల్లి ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు ఆచార్లగూడెం ఉపసర్పంచ్ మాగం సైదులు సదాశివపురం ఉపసర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావు వడ్డే జగన్ దోసపాటి చంద్రశేఖర్ తోళ్ల బుచ్చాలు సూరేపల్లి రవి పాలడుగు అప్పారావు ఎంద్రాతి రిషికేష్ పినబోయిన సుబ్బారావు తుళ్లూరి కోటయ్య పొట్టపింజర రవి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్ భూక్య రవి మేకపోతుల సురేష్ యాతాకుల శ్రీనాథ్ వెంకటేశ్వర్లు దుడ్డేల సంజయ్ ధరావత్ సంతోష్ భూక్య బాలాజీ ఉమ్మినేని విజయ్ తోట ధనుష్ తాత అఖిల్ తదితరులు పాల్గొన్నారు..



## ముఖ్యమంత్రి వైద్య సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కెరటం న్యూస్ 27 దుమ్ముగూడెం:**

ముఖ్యమంత్రి వైద్య సహాయ నిది క్రింద మంజరి అతిన చెక్కులను బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి.శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజెసారు డి.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం.నాగేశ్వరరావు కు రూ.60.000 వేలరూపాయలు,రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కందుల.వెంకటరెడ్డి కి రూ.46 వేల రూపాయలు వైద్య ఖర్చులు నిమిత్తమై ప్రభుత్వ విప్ .పినపాక ఎమ్మెల్యే రేగా.కాంతారావు గారి సిపారుసుల ద్వారా మంజూరి కాగా సంబంధిత చెక్కులను ఈరోజు అన్నె. సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా లబ్ది దారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు.లక్ష్మీ, పార్టీ మండలకార్యదర్శి కణితి రాముడు,అధికారప్రతినిది ఎమ్ డి జానీపాషా. తునికి కామేష్, ఎమ్ పి టి సి మడకం.రామారావు,నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, మోత్కురి. శ్రీకాంత్, పొడుతూరి. నాగరాజు, వాగే.వెంకటేశ్వరరావు, అల్లాడి. వెంకటేష్, పోడియం.సుబ్బారావు, కొమ్ము.రంజిత్ కుమార్ ,జిలకర గంగరాజు,కారం.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## సీపీఐ ప్రాథమిక సభ్యత్వానికి విజయబాయి రాజీనామా

**కెరటం న్యూస్, వైరా**




సీపీఐ పార్టీ సభ్యురాలిగా, జిల్లా కౌన్సిల్ ఆహ్వానితురాలిగా కొనసాగుతున్న వైరా నియోజ కవర్గానికి చెందిన శ్రీమతి బానోత్ విజయబాయి ఆ పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కు శుక్రవారం రాజీనామా లేఖను అందజేశారు. ఇప్పటివరకు పార్టీలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఆరోగ్యలక్ష్మి మెనూ బిల్లులను పది రూపాయలకు పెంచాలి

## కె బ్రంమాచారి డిమాండ్

**కెరటం న్యూస్ 27 దుమ్ముగూడెం:**

అంగన్వాడీ కేంద్రాల్లో భాగ్యలక్ష్మి పథకం కింద అందిస్తున్న భోజనానికి తల్లులకు మెనూ ఛార్జి రోజుకు పది రూపాయలకు పెంచాలని పిల్లలకు ఐదు రూపాయలకు పెంచాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం దుమ్ముగూడెం ప్రాజెక్టు కార్యాలయం ముందు సి ఐ టి యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పెరుగుతున్న ధరలకి అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం మార్కెట్లో గ్యాస్ సిలిండర్ 1150 రూపాయలు ఉందని అది అంగన్వాడి సెంటర్ కు చేరే సరికి రవాణా ఖర్చులతో కలిపి 1300 రూపాయలు అవుతుందని ప్రభుత్వం మాత్రం 950 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని ఒక్కొక్క అంగన్వాడీ టీచర్ ప్రతిసారి 350 రూపాయలు అదనంగా ఖర్చు భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ బండ చేరటానికి అయ్యే ఖర్చుతో సహా మొత్తం డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలని లేదా గ్యాస్ బండను ప్రభుత్వం నేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న కందిపప్పు నాసిరకంగా ఉంటుందని ఎంత ఉడకబెట్టిన పప్పు ఉడకటం లేదని రుచిగా ఉండటం లేదని నాణ్యమైన కందిపప్పును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఐ సి డి ఎస్ ను ప్రభుత్వ శాఖగా గుర్తించాలని బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేసారు ఐసిడిఎస్ ను ప్రైవేటికరించే విధానాలను మానుకోవాలని హెచ్చరించారు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అంగన్వాడీలు గ్రాట్టీ చట్టానికి అర్హులని సుప్రీంకోర్టు




ఇచ్చిన తీర్పును అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడికి టీచర్లకు హెల్పర్లకు ఇవ్వాల్సిన మూడు నెలల పెండింగ్ ఏరియాస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కేంద్రాలకు కొత్త గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు వంట పాత్రలు అందజేయాలని డిమాండ్ చేశారు ఎటువంటి షరతులు లేకుండా మినీ అంగన్వాడీ కేంద్రాలన్నింటిని మెయిన్ కేంద్రాలుగా మార్పు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ను రద్దు చేయాలని పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు సిడిఎస్ పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం మార్చి ఒకటి రెండు మూడు తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ఈ లోగా ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వింత పత్రాన్ని సిడిపిఓ సలోని గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కొరసా చిలకమ్మ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కమలాదేవి ,బుచ్చమ్మ ,గజలక్ష్మి కృష్ణవేణి, రమణ ,సృజన, రాజేశ్వరి, విజయలక్ష్మి, కాంతా, సరియం బేబీ తదితరులు పాల్గొన్నారు